## సెలవుపై వెళ్ళిన కలెక్టర్

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 7 ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు వ్యక్తిగత పనుల నిమిత్తం సెలవుపై వెళ్ళారు. శుక్రవారం సెలవు పెట్టిన ఆయన శని, ఆదివారాలు ఉన్నతాధికారుల అనుమతితో వెళ్ళారు. సోమవారం ఆయన తిరిగి అందుబాటులోకి రానున్నారు.

## సమస్యలపై వినతుల వెల్లువ

**చేజర్ల,అక్టోబర్7,ప్రభాతవార్త:** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చేజర్ల మండలం ఆదూరుపల్లిలో శుక్రవారం జరిగిన గ్రామసభలో గ్రామస్తులు సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. గ్రామంలో ప్రధానంగా రెవెన్యూపరమైన సమస్యలపై చర్చ జరిగింది. చుక్కల భూములకు సంబంధించి పాస్‌పుస్తకాల తయారీ , ఒకరిపొలాలు మరొకరిపేరుతో నమోదై ఉండడం , ఇంటి స్థలాలు , ఆక్రమణలు తదితర విషయాలపై అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఇప్పటివరకు రెండు పొదుపు గ్రూపులకు సున్నా వడ్డీ , ఆసరా లాంటి పథకాలు తమకు వర్తించడం లేదని ఫిర్యాదు చేశారు. గ్రామంలో పందులు, కుక్కలు స్వేరవిహారం చేస్తున్నాయని వాటిని అరికట్టేలా చూడాలని కొందరు వినతిపత్రాలు అందజేయగా డ్రైనేజీ ఏర్పాటు చేయించాలని మరికొందరు వినతిపత్రాలు అందజేశారు. సమస్యలన్నింటిని గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులు అధికారులకు సూచించారు. చేజర్ల ఎంపిడిఒ ఎన్.విజయలలిత, డిప్యూటీ తహసిల్దార్ పుట్టాబత్తిన విజయ్‌కుమార్ , ఎపిఒ వెంకటేశ్వర్లు, ఎపిఎం సుజన, అన్ని శాఖల అధికారులు , సర్పంచ్ చేవూరు నారాయణమ్మ, జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారధి, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షుడు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్టీని బలోపేతం చేయండి



**నెల్లూరు అక్టోబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర సూచించారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నగర నియోజకవర్గంలోని 10, 11, 13, 14 డివిజన్లకు సంబంధించిన ముఖ్య నేతలతో బీద.రవిచంద్ర, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్‌ని పక్కాగా చేపట్టాలన్నారు. అందరూ సమిష్టిగా పనిచేయాలని, అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సైతం వేగవంతం చేసి నగర నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో తొలి స్థానంలో నిలపాలని సూచించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మన పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా జనరల్ కార్యదర్శి, నెల్లూరు పార్లమెంటు మహిళా విభాగపు అబ్జర్వర్ ముప్పాళ్ళ.విజేతరెడ్డి, తాళ్ళపాక.అనూరాధ, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కువ్వారపు.బాలాజీ, ఉచ్చి.భువనేశ్వర్‌ప్రసాద్, డివిజను అధ్యక్షులు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, కన్వీనర్లు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## నాణ్యమైన పారిశుధ్య సేవలు అందించండి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్‌లలో పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టి నాణ్యమైన పారిశుధ్య సేవలు అందిస్తేనే ప్రజల నుంచి కార్పొరేషన్‌కు పూర్తి సహకారం లభిస్తుందని కమిషనర్ డి.హరిత సూచించారు. శుక్రవారం క్లీన్ ఆంధ్రప్రదేశ్ (సిఎల్‌ఎపి) కార్యక్రమంలో భాగంగా యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని కార్పొరేషన్ సమావేశ మందిరంలో శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, సచివాలయం శానిటరీ కార్యదర్శులతో నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ రెసిడెన్షియల్ గృహాలు, కమర్షియల్ భవనాల నుంచి ప్రతి నెలా రూ.1.25 కోట్ల మొత్తం యూజర్ చార్జీల రూపంలో వసూలు చేయాలని, నగరంలో ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరిస్తున్న నూతన వాహనాల రుణ బకాయిల చెల్లింపులకు యూజర్ చార్జీల వసూళ్లు తప్పనిసరి అని వివరించారు. సచివాలయం శానిటరీ కార్యదర్శి విధుల్లో భాగంగా ప్రతి రోజూ ఉదయం 5.30 గంటలకు క్లస్టర్‌లో హాజరై బయోమెట్రిక్ హాజరు వేయాలని సూచించారు. సచివాలయాల వారీగా శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్స్‌పెక్టర్లు, కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది మొత్తం ఒక బృందంగా ఏర్పాటై మెరుగైన పారిశుధ్య నిర్వహణ అందించేలా కృషి చేయాలని కమిషనర్ సూచించారు. సచివాలయ కార్యదర్శులు ప్రణాళికాబద్ధంగా పారిశుధ్య సిబ్బంది ద్వారా రోడ్ల సఫాయి, డ్రైన్ వర్క్, డోర్ టు డోర్ చెత్త సేకరణ వాహనాల తరలింపు, డ్రైను కాలువల్లో స్ప్రే, ఫాగింగ్, గ్యాంగ్ వర్క్‌లను క్రమం తప్పకుండా చేయించాలని తెలిపారు. కార్యాలయం వేళల్లో సచివాలయాలకు వచ్చే సమస్యల పరిష్కారం, యూజర్ చార్జీల వసూళ్లు, ట్రేడ్ లైసెన్సుల మంజూరు, హోటళ్లు, ఇతర కమర్షియల్ భవనాల్లో పారిశుధ్య నిర్వహణ తనిఖీలు, ఇళ్లకు వెళ్లి ప్రజల్లో తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించడం, ఇళ్లలో మురుగునీరు నిల్వ ఉంచకుండా ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. నిషేదిత ప్లాస్టిక్ ఉత్పత్తులు, ఫ్లెక్సీ బ్యానర్‌లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, ఈ నెల 25వ తేదీ లోపు ప్లాస్టిక్ ఫ్రీ, ఫ్లెక్సీ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలని సూచించారు. ప్లాస్టిక్, ఫ్లెక్సీల వినియోగంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, భారీ జరిమానాలు విధించాలని సచివాలయం శానిటరీ కార్యదర్శులకు కమిషనర్ సూచనలు జారీ చేశారు. అనంతరం శానిటేషన్ ఇన్స్‌పెక్టర్లకు ప్రస్తుతం ఉన్న పన్నుల డిమాండ్, వసూలు చేసిన మొత్తాల వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకుని వసూళ్లను ఇంకా వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి, పశు వైద్యాధికారి డాక్టర్ మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు దూబగుంట సర్పంచ్ చెక్ పవర్ రద్దు

**కలిగిరి, అక్టోబర్7, ప్రభాతవార్త;** కలిగిరి మండలం తూర్పు దూబగుంట సర్పంచి చెక్ పవర్ రద్దుచేసినట్లు కలిగిరి యంపిడిఓ కళాదర్‌రావు తెలిపారు.తూర్పుదూబగుంట పర్పంచిపందిళ్లపల్లి ధనమ్మ పంచాయితీ నిదులు నిబంధనలకు విరుద్ధంగా డ్రాచేయడం జరిగిందన్నారు. నిదులు డ్రాచేయడంలో నిబంధనలు పాటించకుండా అవకతవకలకు పాల్పడ్డారన్నారు. దీనిపై విచారణ చేపట్టిన అధికారులు జరిగిన సంఘటనపై వాస్తవాలతో కూడిన నివేదికనుజిల్లా అధికారులకు పంపడం జరిగిందన్నారు.సర్పంచి నిదులు దుర్వినియో గంచేసినట్లు రుజువు కావడంతో పంచాయితీరాజ్ చట్టం, ఉత్తర్వులు నెం,30.20.01.1995లోని రూల్ 42(1)ప్రకారం 6మాసాలు పాటు చెక్ పవర్ రద్దుచూస్తూ జిల్లా పంచాయితీ అధికారి ధనలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారని యంపిడిఓ తెలిపారు.పంచాయితీ పరిపాలన దృష్యా నిదులు డ్రాచేయుఅధికారాన్ని తనకు అప్పగించినట్లు యంపిడిఓ కళాధర్‌రావు తెలిపారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలి

**నెల్లూరు అక్టోబర్ 7 ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షర్లకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చెయ్యాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వెంకటరాజు, తిరుమలయ్యలు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గురువారం రా ష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ఆర్థిక అధికారుల సమీక్షాసమావేశంలో ఆర్ధిక పరిస్థితి బాగుందని, ఆర్ధిక లక్ష్య సాధనలో ప్రభుత్వం 95శాతం సాధించడం జరిగిందని ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వం ఉద్యోగులకు రావలసిన అన్ని రకాల బకాయిలు చెల్లించాలన్నారు.

సుమారు151 నెలల కరువు భత్యం చెలించాల్సి ఉందన్నారు. పిఆ ర్‌సి బకాయిలు ఉద్యోగ విరమణ అనంతరం కాకుండా వెంటనే మంజూరు చెయ్యాలని, పిఎఫ్ రుణాల బకాయిలను చెల్లించాలన్నారు. ఆర్థిక పరిస్థితి మెరుగయిన నేపథ్యంలో పిఆర్‌సిలో జరిగిన నష్టాన్ని బర్తీ చేస్తామని గతంలో యిచ్చిన హామీమేరకు నష్టనివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా ఉన్నతాధికారులకు తగిన ఆదేశాలు జారీచేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రస్తుతం ప్రచారంలో ఉన్న అపోహలను ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్‌లు నమ్మవలసి వస్తుందని హెచ్చరించారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## నేడు రెడ్‌క్రాస్‌లో ఉచిత కృత్రిమ అవయవాల ఏర్పాటు

**నెల్లూరు అక్టోబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** గత జూలై నెల 23వ తారీఖున జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి శాఖ దివ్యాంగులకు ఉచిత కృత్రిమ కాళ్ళు, చేతులు అమర్చేందుకు 400 మంది నుండి కొలతలు తీసుకున్న సంగతి విధితమే. గత సెప్టెంబర్ నెల 17, 18 తేదీల్లో కొలతలు తీసుకున్న 200 మందికి ఉచిత కృత్రిమ అవయవాలను ఏర్పాటు చేశారు. మిగిలిన 200 మందికి నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలోని రెడ్‌క్రాస్ జిల్లా కార్యాలయంలో సమావేశ మందిరంలో రెండో విడతగా ఈనెల 8, 9 శిబిరం ఏర్పాటు చేశామని, కృత్రిమ అవయవాల కోసం కొలతలు ఇచ్చిన దివ్యాంగులు హాజరు కావాలని సమాచారం అందించామని, సమాచారం అందని వారు 8639310160, 9647108108 ఫోన్ నంబర్లలో వివరాలు తెలుసుకోవాలని ే ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి తెలిపారు.

## పక్కాగా సమాచారహక్కు చట్టం అమలు

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 7 ప్రభాతవార్త** జిల్లాలో సమాచారహక్కు చట్టం పక్కాగా అమలుచేయాలని..దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని అర్‌టిఐ నిబంధనల మేరకు నిర్ధిష్టగడువులోగా అందజేయాలని రాష్ట్ర సమాచార కమీషనర్-రిటైర్డ్ ఐపీఎస్ అధికారి బీవీరమణకుమార్ సూచించారు. జిల్లాలో సమాచారహక్కుచట్టం అమలవుతున్న తీరును చర్చించేందుకు..సమాచారహక్కు చట్టంపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం నెల్లూరులోని జిల్లాపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో జరిగిన వర్కుషాప్‌కు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వశాఖలలో పారదర్శకత.. జవాబు దారీతనం పెంపొందించేందుకు..ప్రభుత్వ కార్యకలాపాల సమచారాన్ని ఎటువంటి గోప్యత లేకుండా ప్రజలకు అందించేందుకే సమాచారహక్కు చట్టం ఏర్పడిందన్నారు. ప్రజాధనంతో చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను తెలుసుకొనే హక్కు ప్రజలకు వుందన్న రమణకుమార్ ఆయా విషయాలపై వారు అడిగే సమాచారాన్ని జాప్యం లేకుండా అందించాలన్నారు. జిల్లాలో సమాచారహక్కు చట్టం పక్కాగా



అమలుచేయాలన్న ఆయన అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సెక్షన్ 4 (1బి)లో పొందుపరచబడ్డ 17 అంశాలను తూచా తప్పకుండా అమలుచేయాలన్నారు. ముఖ్యంగా ఆయా కార్యాలయాల ముందు పౌర సమాచార అధికారి పేరు..అప్పీలేట్ అధికారి పేరు..ఫోన్‌నెంబర్లు... అందిస్తున్న సేవలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలుపుతూ సమాచారహక్కు చట్టం బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటుచేయాలన్నారు. అలాగే ప్రతినెలా మూడవ శుక్రవారం సమాచారహక్కు చట్టం దరఖాస్తులపై ప్రభుత్వ కార్యాలయాలలో సమీక్షా సమావేశాలు జరుపుకోవాలన్న కమీషనర్ సకాలంలో దరఖాస్తుదారులకు సమాచారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమాచారహక్కు చట్టం దరఖాస్తుల పరిశీలన..నిర్ధిష్టగడువులోగా పరిష్కారానికై జిల్లాస్థాయిలో అర్‌టిఐ మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేయాలన్నారు. ఇక భూసంబంధ సమస్యలకు సంబంధించి వస్తున్న అర్‌టీఐ దరఖాస్తులపై రికార్డులు లేవని తప్పించుకోకుండా బాధితులకు న్యాయం అందేలా అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. అలాగే ఆర్‌టిఐ దరఖాస్తుదారులు కూడా సమాజహితం కోసం సమాచారహక్కు చట్టాన్ని వాడుకోవాలని రమణకుమార్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**పరిపాలనలో పెరిగిన పారదర్శకత : జేసీ కూర్మనాథ్**

వర్కుషాపులో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాచారహక్కు చట్టం వల్ల పరిపాలనలో పారదర్శకత పెరిగిందన్నారు. ఎక్కడా ఎటువంటి గోప్యతా లేకుండా సరైన సమాచారాన్ని ప్రజలకు అందజేయడం జరుగుతోందన్న ఆయన ఆర్‌ఐటి చట్టాన్ని సరైన మార్గంలో వినియోగించుకుంటే సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ ఈ సందర్భంగా జిల్లాలో సమాచారహక్కుచట్టం అమలుచేస్తున్న తీరును వివరించారు. కాగా ఈ వర్కుషాపులో జిల్లా న్యాయసేవాసంస్థ అధ్యక్షులు-సీనియర్ సివిల్‌జడ్జి శ్రీనివాసులు, ఏఎస్పీ హిమవతి, జిల్లాపరిషత్ సీఈఓ చిరంజీవి, డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, డిపిఓ ఎం.ధనలక్ష్మి, డిఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్య, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, బీసీ సంక్షేమశాఖాధికారి వెంకటయ్య, పంచాయితీరాజ్ ఎస్‌ఈ శివారెడ్డి, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, కావలి ఆర్‌డిఓ శీనానాయక్‌లతోపాటు తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పౌర సమాచార అధికారులు, ఆర్‌టిఐ దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## గ్రామ సభలు సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు,అక్టోబం7 ప్రభాతవార్త :** గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తేలిక పాటి సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మి అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం ఆధార్ లింక్, రేషన్ కార్డులో తప్పులు, ఆధ్ఛార్ అనుసంధానం వంటి సమస్యల పరిష్కారానికి గానూ ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నదే ప్రధాన ధ్యేయం అన్నారు. ఇందుకు గానూ గ్రామ సచివాలయ ఉద్యోగులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఇటువంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా స్పందనలో వచ్చే అర్జీల పరిష్కారంపై కూడా దృష్టి పెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చూడాలన్నారు. ప్రభుత్వం ఈ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసిన లక్ష్యం పూర్తిగా నెవేరేందుకు గ్రామ సచివాలయ ఉద్యోగులు దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ కుమారి, పంచాయతీ కార్యదర్శి కరుణ, తదితరులు ఉన్నారు.



## రూ.15కోట్లతో బారాషాహీద్ దర్గా అభివృద్ధి

**నెల్లూరురూరల్, అక్టోబరు7 ప్రభాతవార్త** రూ.15కోట్లతో బారాషాహీద్ దర్గాను అభివృద్ధి చేస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రకటించారు. శుక్రవారం దర్గా ప్రాగణంలో నిర వ్వహించనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, దర్గా అభివృద్ధి పనులకు ఈనెల 9న మిలాడినబి పండుగసందర్భంగా శంకుస్థాపన చేస్తామన్నారు. ఈకార్యక్రమానికి కడప పీఠాధిపతి అరీఫుల్లా హుస్సేన్, నెల్లూరు ముస్తి అబ్దుల్ వాహబ్ సాహెబ్, సయ్యద్ అబూబకర్ తదితరులు ముఖ్యఅతిధులుగా హాజరౌతారన్నారు. ఎమ్మెల్యేగా తన హయాంలో దర్గా అభివృద్ధికి నిధులు విడుదల కావడం, సరా వ్వంగ సుందరంగా దర్గాను తీర్చిదిద్దడం సంతోషదాయకమన్నారు. కార్పోరేటర్



యాకసిరి వాసంతి తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బుజబుజనెల్లూరులో:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకురూరల్ పరిధిలో రెండవ విడత గడపగడపకూ - మనప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం 25వడివిజన్ బుజబుజనెల్లూరులో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, పేదరిక నిర్మూలనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వివరించారు. ప్రజలు వివిద సమస్యలను ఎమ్మెల్యే కోటంరెడ్డి దృష్టికి తీసుకురాగా, పరిష్కారానికి హామి ఇచ్చారు. ఇంటింటికీ తిరిగిన ఆయన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అన్న అంశంపై ఆరా తీశారు. వివిద సంక్షేమ పథకాల గురించి వివరించారు. స్థానిక డివిజన్ ఇన్‌చార్జ్ బద్దెపూడి నరసింహగిరి, నాయకులు నరేష్, శేషు, రాము, హరినాయుడు తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్నై హాస్పిటల్స్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్‌పై దాడులు

### నోటీసులు అందించిన వైద్యశాఖ, మున్సిపల్ అధికారులు

**నెల్లూరు అక్టోబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** జిల్లా వైద్యశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా నగరంలోని పొగతోటలో నడుపుతున్న చెన్నై హాస్పిటల్స్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్‌పై దాడులు చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటన ఆ ప్రాంతంలో సంచలనం రేకెత్తించింది. దాడులు చేసిన సంఘటన గోప్యంగా ఉంచారు. చెన్నై ఆసుపత్రుల సమాచారం పేరుతో ప్రతి శనివారం డాక్టర్లను పిలిపించి వైద్యం ఏలా చేస్తున్నారంటూ సెంటర్ యజమానిని డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణలు ప్రశ్నించారు. దీంతో సెంటర్ యజమాని రమేష్ తాము వైద్య చికిత్సలు అందించడం లేదంటూ వాదనకు దిగారు. కేవలం ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు, సెంటర్ నిర్వాహకునికి కాసేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య మాట్లాడుతూ గత 10ఏళ్ళుగా ఇక్కడ చెన్నై హాస్పిటల్స్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్ నడుపుతున్నారన్నారు. ఇన్‌ఫర్మేషన్ అంటే ఆసుపత్రుల వివరాలు, అందే వైద్యం గురించి మాత్రమే ప్రజలకు తెలపాలన్నారు. అయితే అందుకు విరుద్ధంగా ప్రతి శనివారం చెన్నై నుండి వైద్యులను పిలిపించి క్లినిక్‌ని నిర్వహిస్తున్నారన్నారు. ఇది చట్టానికి విరుద్ధమన్నారు. వైద్య సేవలందించాలంటే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఇదే సందర్భంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంటకరమణ మాట్లాడుతూ మున్సిపల్ చట్టం ప్రకారం ట్రేడ్‌లైసెన్సు, ఎన్‌ఓసీ, శానిటేషన్ లాంటి సర్టిఫికేట్‌లు పొంది లైసెన్సు కలిగి ఉండాలన్నారు. ఇక్కడ అలాంటివేమీ జరగడం లేదన్నారు. అందువల్లనే తాము కూడా మూడు రోజుల్లోనే తగు సమాధానం ఇవ్వాలంటూ నోటీసులు అందచేశామన్నారు. ఈలోగా సరైన సమాధానం ఇవ్వకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖతోపాటు మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ త్వరితగతిన పూర్తి చేయండి

**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** నగరంలోని 54 డివిజనులలో లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) 2020 పథకంలో భాగంగా ఇప్పటివరకు 116 లేఅవుట్‌లు డిటిసిపి వారి అనుమతులు పొందాయని, ఈ ఏడాది అనగా 2022 అక్టోబరు నెలాఖరుతో స్కీం ముగియనున్నందున మిగిలిన లేఅవుట్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ డి.హరిత సచివాలయం కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం, సచివాలయం వార్డు ప్లానింగ్ రెగ్యులేషన్ కార్యదర్శులతో ఎల్ఆర్ఎస్ సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా 379 లేఅవుట్స్‌ను గుర్తించి, వాటికి ఫ్యాట్రన్స్ తయారు చేసి అనుమతి



కోసం డిటిసిపి వారికి పంపామని తెలిపారు. అందులో 116 లేఅవుట్‌లు అనుమతి పొందాయని, మరో 76 లేఅవుట్‌లు అనుమతులు కోసం సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. వార్డు ప్లానింగ్ కార్యదర్శులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మరో 143 లేఅవుట్‌లకు ఫ్యాట్రన్స్ తయారు చేసి అనుమతులకు పంపేందుకు సిద్ధం చేశామని కమిషనర్ వెల్లడించారు.

నగరవ్యాప్తంగా అన్ని డివిజన్‌లలో కన్‌స్ట్రక్షన్ అండ్ డెమోలిష్, నిర్మాణ వ్యర్థాలు, అనధికార కట్టడాల పర్యవేక్షణపై వార్డు ప్లానింగ్ కార్యదర్శులు తదనుగుణంగా జాబ్ చార్జ్ తయారు చేసుకుని విధులు నిర్వర్తించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన జగనన్న భూరక్షణ, భూ హక్కు పథకంలో భాగంగా నగరంలో విలీనమమైన 17 రెవెన్యూ గ్రామాల రికార్డులను ఆన్‌లైన్ చేసే కార్యక్రమాలు వేగవంతం చేయాలని ప్లానింగ్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ డిసిపి, ఎసిపి, టిపివోలు, వార్డు ప్లానింగ్, రెగ్యులేషన్ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగులకు అండగా నిలిచిన టిడిపి నేత



**కందుకూరు, అక్టోబర్7, ప్రభాతవార్త:** నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ సహాయక కార్యక్రమాలు ముమ్మరం చేశారు. దసరాపండుగ సందర్భగా నియోజకవర్గంలోని పలుచోట్ల వికలాంగులకు అండగా నిలిచారు. పలువురికి ట్రైసైకిల్ అందజేశారు. మరికొందరిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. గత వారంరోజులుగా పలు గ్రామాల్లోకి వెళ్లి విస్తృతంగా పర్యటిస్తున్నారు, సేవా కార్యక్రమాలకు హాజరైయ్యారు. దసరా పండుగ రోజు వివిపాలెం మండలంలోని పోలినేనిపాలెంలోని ఎన్‌టిఆర్ విగ్రహ ఆవిష్కరణకు హాజరై ఎస్‌కె రసూల్ వికలాంగురాలుకి ట్రైసైకిల్‌ను పంపిణీ చేశారు. లింగసముద్రం మండలం చిన్నపవని గ్రామస్తుల ఆహ్వానం మేరకు పావనక్షేత్ర శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవ కార్యక్రమానికి హాజరై య్యారు. కందుకూరు పట్టణంలో పలు వార్డులలో పర్ యటించారు.

## అంకమ్మగుడి పున:నిర్మాణానికి సిఐ విరాళం



**కందుకూరు టౌన్, అక్టోబర్7, ప్రభాతవార్త:** కందుకూరు పట్టణంలోని శ్రీ అంకమ్మతల్లి ఆలయ పున:నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. శాసన సభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్నారు. పండుగరోజు ఆలయ ప్రాంగణంలో ఆయన పనులను నిశితంగా పరిశీలించారు. అనంతరం అధికారులు, అభివృద్ధి కమిటీ సభ్యులతో చర్చించారు. ఇందులో భాగంగా గురువారం గుడ్లూరు సిఐ సుబ్బారావు కుటుంబసభ్యులు ఆలయ అభివృద్ధి కోసం 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, పలువురు సమక్షంలో ఈ నగదును అందజేశారు.

## గ్రామాలలోనే పరిపాలన



**కందుకూరు, అక్టోబర్7, ప్రభాతవార్త:** గ్రామాలలోనే ప్రజల వద్ద నుంచే పరిపాలన సాగుతున్నట్లు శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కందుకూరు రూరల్ మండలంలోని విక్కిరాలపేటలో ఆయన ఇంటింటి పర్యటన చేశారు. శుక్రవారం ఉదయం 7గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభించి సాయంత్రం వరకు ప్రతి గడపవద్దకు వెళ్లారు. తొలుత ఆంజనేయస్వామి విగ్రహం వద్ద పూజలు నిర్వహించి అధికారులు, సిబ్బందిని వెంటబెట్టుకుని ప్రతి ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా ఓ వృద్ధుడు ఎమ్మెల్యే దగ్గరకు వచ్చి కంటి చూపు కనిపించడంలేదని చెప్పడంతో స్పందించిన ఎమ్మెల్యే తన ఖర్చులతో కంటి పరీక్షలు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామం మొత్తం ఆయన కలియ తిరిగారు. అనంతరం పక్కనే ఉన్న బలిజపాలెం ఎస్సీ కాలనీలో సాయంత్రం వేళఈ కార్యక్రమం నిర్వహించారు. విక్కిరాలపేటలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మూలంగా గ్రామస్థాయిలోనే పరిపాలన జరుగుతోందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నట్లు చెప్పారు. జిల్లా, డివిజన్, మండలకేంద్రాలతో పని లేకుండా సచివాలయ వ్యవస్థ ద్వారా ఆయాగ్రామ వాసులకు పరిపాలన చేరువ చేసి తక్షణమే ఇంటి ముంగిటకే సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. గ్రామంలో మురుగు కాల్వల నిర్మాణం, సిమెంట్ రోడ్ల ఏర్పాటు, మంచినీటి సౌకర్యం, ఇతర వ్యక్తిగత సమస్యలుపరిష్కరించేందుకు సచివాలయ సిబ్బంది శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. అర్హత ఉండి పథకాలురానివారు తన దృష్టికి తీసుకుని వస్తే వెనువెంటనే పథకాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌సీతారామయ్య, ఎంపిడివో విజయశేఖర్, సర్పంచ్‌లు ఆవుల మాధవరావు, కె.బ్రహ్మయ్య, వైసీపి నేతలు వెంకటరావు, రహీం తదితరులు హాజరైయ్యారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన



**పొదలకూరు అక్టోబర్ 7 ప్రభాతవార్త:** మండలంలోని మహ్మదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పొదలకూరు ఆరోగ్య ఉపకేంద్రంలోని ఎంఆర్‌ఓ కాలనీలో ఎంపిపి స్కూల్‌లో పిల్లలకు శుక్రవారం వ్యక్తిగత పరిశుభ్రతపై డాక్టర్ రమేష్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పిల్లల గురించి చెబుతు పిల్లలందరు పరిశుభ్రంగా ఉండాలని ఆహారం తినే ముందు చేతులు శుభ్రపరచుకోవాలని ప్రతి గురువారం ఐరన్ మాత్రలు మింగాలని పరిశుభ్రత పాటించకపోతే అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని విద్యార్థులకు చెప్పారు. వర్షాకాలం వస్తున్న తరుణంలో దోమకాటుకు గురికాకుండా దోమతెరలు వాడాలని అలాగే నీరు నిలువ ఉన్న ఎడల ఆనీటిలో దోమలు గుడ్లు పెట్టి పిల్లల్ని వృద్ధి చేస్తాయని వీటి దాడికి చికెన్‌గున్యా, డెంగ్యూ, మెదడువాపు వంటివి వచ్చే ప్రమాదం ఉందని చెప్పారు. పూలకుండీలలో నీరు, కొబ్బరి బొండాలలో నీరు, టైరులలో నీరు నిలువ ఉండకుండా ప్రతి శుక్రవారం విధిగా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రమేష్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి టి రవికుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు అనురాధా, ఆరోగ్య సహాయకులు రాధాకుమారి, సాని శివప్రసాద్, సుమంజలి, సచివాలయం ఎఎన్‌ఎం కృష్ణమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**సైదాపురం, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్‌రాజు తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురం, చాగణం, చాగణంరాజుపాళెం గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతుల ఈ కేవైసీ పంట నమోదుకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమై ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సంబంధించిన వివిధ రకాల ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉన్నాయని, కావలసిన వారు స్థానిక రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా ఈ-క్రాప్ పంట నమోదుపై ఏవో హైమావతిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రధానంగా రైతు భరోసా కేంద్రంలో విధులు నిర్వర్తించే సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు వారికి అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రజాసమస్యలపరిష్కారానికి కృషిచేయాలి



**వలేటివారిపాలెం అక్టోబరు 7, ప్రభాతవార్త:** ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేయాలని స్థానిక జెడ్పీటీసీ ఇంటూరి భారతి అధికారులుకు సూచించారు. శుకృవారం మండ పరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఎంపీపీ పి.మౌనిక అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ అధికారి భరత్‌కుమార్, వైద్యాధికారి శ్రీనివాసరావు, ఏపీవో బాషా, విద్యుత్ సబ్ ఇంజనీర్ జ్యోత్స్న, పీఆర్ ఏఈ గోపిచంద్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రభావతి, తహసిల్దార్ సుందరమ్మ, ఎంపీడీవో రఫీక్ అహ్మద్, ఎంఈవో రవికుమార్, ఆర్టీసీ డిపోమేనేజర్ పెద్దన్న శెట్టి తదితరులు ఆయా శాఖల పనితీరును వివరించారు.

ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ విద్యాశాఖలో నెలకొన్న సమస్యలను సభకు వివరించారు. ఇందుకు ఎంఈవో తగిన చర్యలు తీసుకుంటానన్నారు. ఎంపీటీసీ రవీంద్ర మాట్లాడుతూ పోలినేనిపాలెంలో సచివాలయం, రైతుభరోసా భవనాలను కాంట్రాక్టర్ అధికారులకు అప్పగించకపోవడం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. నెలలోపు అప్పగించనున్నట్లు ఏఈ గోపిచంద్ తెలిపారు. ప్రయాణికులు సౌకర్యార్థం కందకూరు డిపోలో అమలవుతున్న సౌకరా ్యలను డీఎం వివరించారు. సద్వినియో గం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

చుండి సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ ఓటీఎస్ పథకం ద్వారా లబ్ది దారులు ఒక్కొక్కరు రూ.5నుంచి 10వేలు వరకు సుమారు 100మంది దాకా చెల్లించారు. ఏడాది గడస్తున్న ప్పటికిని ఇంతవరకు లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ చేయలేదన్నారు. ఈ విషయమై తహసిల్దార్ మాట్లాడుతూ త్వరలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ సమావేశానికి బాధ్యతాయుతమైన అధికారులు సకాలంలో హాజరుకాకపోవడం, సమయపాలన పాటించకపోవడాన్ని తప్పుపట్టారు. ఈ కార్య క్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. నోరుమెదపని ప్రజా ప్రతినిధులు మండలంలో 21పంచాయతీ సర్పంచ్‌లు, 10మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. వీరంతా మూడు నెలలకొకసారి నిర్వహించే ఈ సమావేశంలో తప్పనిసరిగా పాల్గొని ఆయా గ్రామాల పరిధిలో నెలకొ న్న సమస్యలను చర్చించాలి. ఇందుకోసం ఏర్పాటుచేసిన ఈ చక్కని వేదికను సద్వినియోగం చేసుకోవాల్సి ఉంది. అయితే మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు మొక్కుబడిగా హాజరుకావడం, మౌనంగా సమావేశాల్లో కూర్చోవడం, టీ బిస్కట్లుకే పరిమితము కావడం ఆనవాయితీ అయింది. ఒకరిద్దరు మినహా మిగిలిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నోరుమెదపడం లేదు. ఇందుకు కారణం కొందరికి గ్రామ సమస్యలపై పట్టులేకపోవడం, సమస్యలపై అవగాహనలేకపోవడం, మరొకొందరు వివిద కారణాల రీత్యా హైదరాబాదు, బెంగుళూరు తదితర ప్రాంతాలలో స్థిరపడడంగా పలువురు చెప్తున్నారు. మూడు నెలలకొకసారి జరిగే ఈ సమావేశాలి కొందరు మొక్కుబడిగా చుట్టపు చూపుగా హాజరవుతుండగా, మరికొందరు అదేముందిలే అంటూ గైరు హాజరవుతున్నారు. శుకృవారం జరిగిన సమావేశంలో వలేటివారిపాలెం, పోలినేనిచెరువు, పోకూరు, అంకభూపాలపురం, లింగపాలెం, ఉప్పలపాడు, పోలినేనిపాలెం, కొండసముద్రం, నూకవరం, అత్తంటివారిపాలెం, కూనిపాలెం, శాఖవరం, బడేవారిపాలెం, చెర్లోపాలెం, శింగమనేనిపల్లె, కలవళ్ల, నలదలపూరు కొండారెడ్డిపాలెం తదితర గ్రామాల సమస్యలపై చర్చించిన నాధుడే లేరు. అదేవిధంగా పోలినేనిపాలెం, కలవళ్ల ఎంపీటీసీలు రవీంద్ర, స్వర్ణ నరసింహం, బడేవారిపాలెం ఎంపీటీసీ మరియు ఎంపీపీ అయిన పి.మౌనిక మాత్రమే మాట్లాడారు. మిగిలిన ఎంపీటీసీలు నోరుమెదపలేదు. దీంతో స్థానిక స్వపరిపాలన ఉద్దేశ్యం నిర్వీర్యమౌతుంది. ప్రజాప్రతినిధుల ఎంపికలో ఆయా రాజకీయపార్టీల నేతలు తీసుకున్న నెతప్పిదాల వలనే ఈ పరిస్థితే ఎదురువుతుందని పలువురు విశ్లేషిస్తున్నారు.

## హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై తెదేపా నిరసన



**వలేటివారిపాలెం అక్టోబరు 7, ప్రభాతవార్త:** ప్రభుత్వం డాక్టర్ ఎన్టీయార్ హెల్త్‌యూనివర్సిటీ పేరుమార్చిన నేపద్యంలో మంగళవారం వలేటివారిపాలెంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి శాడిజం పతాకస్థాయికి చేరిందన్నారు. ఇందులో బాగంగానే డాక్టర్ ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీని డాక్టర్ వైఎస్సార్‌గా మార్చినట్లు తెలిపారు. జగన్ రాష్ట్రానికి పట్టిన పీడ అన్నారు. ఈ పీడ విరగడకోసం ప్రజలు వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. మరొకసారి ఆయనకు అధికారం కల్ల అన్నారు.

అభివృద్ధి అంటే పేర్లు మార్చడం, వేలకోట్లు వెచ్చించి రంగులు వేయడం కాదన్నారు. జగన్‌కు సంక్షేమము అభివృద్ధి పదాలకు అర్థం కూడా తెలియదని ఇంటూరి విమర్శించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆయన ప్రతిపక్షాన్ని తెదేపాను అణగద్రొక్కడానికే ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చినవెంటనే హెల్త్ యూనివర్సిటీకి తిరిగి ఎన్టీయార్ పేరు పెడతామన్నారు.

సభాధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీకి అధికారం ఖాయమన్నారు. అయినా ప్రతి కార్యకర్త పట్టువదలని విక్రమార్కుడులాగా పనిచేయాలన్నారు. అధికారమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఇందుకోసం ప్రతిగ్రామంలో కార్యకర్తలు విభేదాలు విడనాడి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు గోచిపాతల మోషే, గుత్తా కొండయ్య, గుత్తా తిరపతయ్య, కాకుమాని ఆంజనేయులు, సాధు శ్రీలత, కాకుమాని హర్ష, లింగాబత్తిన మాలా ్య ద్రి, కామినేని ఆశోక్, మేకల అశోక్, గట్టమనేని వెంకేటేశ్వర్లు, వలేటి నరసింహం, బద్దిపూడి శిఖామణి, బెంజమన్, మహిళా అధ్యక్షురాలు ఆంతోనమ్మ, దార్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలినేనిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



**వలేటివారిపాలెం అక్టోబరు 7 ప్రభాతవార్త:** మండలంలోని పోలినేనిపాలెంలో తెదేపా వ్యవస్థాపకులు మరియు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్టీయార్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని తెదేపా కార్యకర్యలంతా స్వయంకృషితో ఈ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. కార్యకర్తల అభీష్టం మేరకు తెదేపా ముఖ్యనేతలతో దసరా సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. వర్షాన్ని సైతం అధిగమించి తొలుత మాజీ సర్పంచ్ అనుమోలు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మినం ^సింహం విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కందుకూరు తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్‌లు విడివిడిగా పాల్గొని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెదేపా నేతలు మాట్లాడుతూ తెలుగు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచినట్లు తెలిపారు. తెలుగు జాతి ఔన్యాత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత ఎన్టీయార్ అని ప్రశంసించారు. సినీ, రాజకీయరంగంలో తనదైన ముద్రవేసుకొని దేశరాజకీయాల్లో సంచలనం సృష్టిస్తూ, నూతన సంస్కరణలుకు శ్రీకారం చుట్టిన ఘనత దివంగత ముఖ ్యమంత్రి ఎన్టీరామారావుకే దక్కుతుందన్నారు. ఆయన పాలనలో బడుగుబలహీన వర్గాల ప్రజలు సుబిక్షంగా ఉన్నారని పేర్కొన్నారు. తిరిగి ఎన్టీయార్ పాలనా రావాలంటే రానున్న ఎన్నికల్లో తెదేపాకు పట్టం కట్టాలన్నారు. తద్వారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు మానికొండ కొండయ్య, కంచర్ల శ్రీను, నవులూరి రాజారమేష్, చెంచునాయుడుతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గరుగుపాలెంలో విద్యుత్ సమస్యకు పరిష్కారం



**వలేటివారిపాలెం అక్టోబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని పోలినేనిచెరువులో ప్రభుత్వం నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలోని అర్జీలకు సత్వర పరిష్కారం లభిస్తుంది. ఈ కార్యక్రమ ంలో ప్రజలు గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి సమక్షంలో అధికారులుకు వివరించారు. అయితే వివిదశాఖలకు సంబందించి సుమారు 50 అర్జీలు వచ్చాయి. ఇందులో సగానికి పైగా పూర్తయినట్లు పంచాయతీ కార్యదర్శి సుజాత తెలిపారు. ఎమ్మెల్యే సహకా రంతో ముగ్గురుకు ట్రైసైకళ్లు అందచేశామని, సదరం ధృవీకరణపత్రాలు, విద్యుత్, వివిధ పథకాల లబ్ధి అందచే యడంపై వివరణ తదితర సమ స్యలను పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఇందులో బాగంగా బుధవారం గరుగుపాలెం ఎస్సీ కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరి ంచారు. గడపగడపకు కార్యక్రమంలో కాలనీవాసులు డి.మహాలక్ష్మి, కొండయ్య, చంద్రమ్మ, పుల్లయ్య, జయ మ్మ తదితరులు తమ ఇళ్ల ముందున్న విద్యుత్ స్థంబాల తీగలు వ్రేలాడుతున్నాయన్నారు. బల్బులు వెలగడం లేదన్నారు. తద్వారా అటవీ ప్రాంతంలో గల మాకు రాత్రిళ్లు విషపురుగుల వలన ఏ ప్రమాదం సంభవిస్తుందోనన్న భయంతో ఉన్నామన్నారు. ఏడాదిగా స్థానిక విద్యుత్ సిబ్బంది తమ సమస్యను పట్టించు కోలేదని గడపగడప కార్యక్రమం సందర్భంగా తమ ఇళ్ల వద్దకు వచ్చిన ఎమ్మెల్యే ఎం.మహీధర్‌రెడ్డికి వివరించారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సి ందిగా ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి అక్కడే ఉన్న విద్యుత్ ఏఈ మధుబాబుకు సూచించారు. ఇందుకు స్పందించిన ఏఈ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమారుడు వైసీపీ యువనేత యాళ్ల శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది కాలనీల్లో నెలకొన్న సమస్యలు సత్వరమే గుర్తించి పరిష్కారించాలన్నారు.

## అధికారుల బాధ్యతా రాహిత్యం



**ఉలవపాడు, అక్టోబరు 7, ప్రభాతవార్త :** మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల బాధ్యతరాహిత్యాన్ని హాజరైన ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. శుక్రవారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వాయల మస్తానమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధికారుల తీరు విమర్శలకు తావిచ్చింది. సమయపాలన లేని అధికారులు ఇష్టానుసారంగా రావడం సమావేశం మధ్యలో వెళ్ళిపోవడంతో సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పేవారు కరువయ్యారు. కొంత మంది అధికారులు అయితే సమావేశానికి పూర్తిగా గైర్హాజరు కాగా మరికొందరు అధికారులు సమావేశానికి హాజరు కాకుండా వారి స్థానంలో అసిస్టెంట్లను పంపించడం జరిగింది. సభ్యులు అడిగే ప్రశ్నలకు అసిస్ట ెంటు ్ల సమాధానం చెప్పలేక అధికారులపై తోసేయడం సభ్యుల్లో నిరాశ కలిగించింది. పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ పనులుపైన ప్రశ్నిస్తే ఇన్స్పెక్టర్ సరైన సమాధానాలు చెప్పలేకపోయారు. అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం పై గర్భిణీలకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగితే సీడీపీఓ హాజరు కాకపోవడంతో ఆమె స్థానంలో వచ్చిన సూపర్‌వైజర్ వాటిపై నాకు అవగాహన లేదని చెప్పడం విశేషం. అయితే మండల సర్వసభ్య సమావేశానికి స్థానిక శాసనసభ్యులు హాజరైతే హడావుడి చేసే అధికారులు శుక్రవారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే హాజరు కాకపోవడంతో అధికారులు సమాధానం కూడా పారదర్శకంగా లేదని సభ్యులు విమర్శించారు. ఒక దశలో ఆయా శాఖలకు సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్టు నివేదిక చదివి వినిపించిన అనంతరం సమావేశం నుంచి అధికారులు బయటికి వెళ్ళిపోవడంతో హాజరైన సభ్యులు ఇది సరైన పద్ధతి కాదని ఎంపీడీఓను ప్రశ్నించడం జరిగింది. మొత్తానికి ఎమ్మెల్యే లేని మండల సర్వసభ్య సమావేశం ఒక విధంగా మొక్కుబడిగానే జరిగిందని ప్రజాప్రతినిధులు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చేవూరి అరుణ, వైస్ ఎంపీపీ ఫజల్, మండల కోఆప్షన్ సభ్యులు ఖాదర్‌భాషా, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**నెల్లూరు అక్టోబర్ 07 ప్రభాతవార్త-హరనాథపురం:** నగరంలోని స్థానిక హరనాథపురం సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయమేర్పడనున్నదని సబ్‌స్టేషన్ ఏఈ పుట్టం దామోధర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కెవి ఫీడర్ పరిధిలో ఉదయం 7.30గంటలనుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఆదిత్యానగర్, అపోలో సెంటర్, హరనాథపురం మెయిన్‌రోడ్డు, సర్వేపల్లి కలువకట్ట తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## మోటార్‌సైకిల్ ఢీ, జర్నలిస్ట్‌కు గాయాలు

**మనుబోలు, అక్టోబరు 7 ప్రభాతవార్త:** చెన్నై-కలకత్తా 16వ నెంబరు జాతీయ రహదారిపై స్థానిక స్టేట్ బ్యాంక్ వద్ద గూడూరు మార్గంలో మోటార్‌సైకిల్‌ని మరో మోటార్‌సైకిల్ ఢీకొంది. ఈ ప్రమాదంలో సీనియర్ జర్నలిస్ట్ జి.బాబుమోహన్‌దాస్, బండి నడుపుతున్న సుమంత్‌రెడ్డిలకు గాయాలైనాయి. నెల్లూరు పగడాలపల్లి నుండి మోటార్‌సైకిల్‌పై గూడూరు వెళ్తూ అదే మార్గంలో వెళ్తున్న జర్నలిస్ట్‌ను అతి వేగంగా ఢీకొట్టాడు. దీంతో జర్నలిస్ట్ తలకు గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్‌లో బాబుమోహన్‌దాస్‌ని, బండి నడుపుతూ గాయపడిన సుమంత్‌రెడ్డిలను గూడూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం తలకు పెద్దగాయం తగలడంతో మెరుగైన చికిత్స కోసం జర్నలిస్ట్‌ను నెల్లూరుకు తరలించారు. ఎస్ఐ ముత్యాలరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నిరుపేద కుటుంబానికి వైఎస్ఆర్ భీమా అందజేత



**బుచ్చి అక్టోబర్ 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పదహారు వార్డు కొదండరామపురంలో ఎస్‌టి కుటుంబానికి చెందిన కత్తి సంజీవయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ పేద కుటుంబానికి వైఎస్ఆర్ భీమా పథకాన్ని వర్తింప చేస్తు తక్షణ నగదు కింద పదివేల రూపాయాలను పదహారువ వార్డు కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, సచివాలయం సెక్రటరీ కరుణాకర్, చలపతి అందించారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## సచివాలయాలలో స్పందన కార్యక్రమాన్ని ఖచ్చితంగా నిర్వహించాలి



**బిట్రగుంట, అక్టోబరు 7 ప్రభాతవార్త** గ్రామ సచివాలయాలలో ప్రతి రోజు సాయంత్రం స్పందన కార్యక్రమాన్ని ఖచ్చితంగా నిర్వహించాలని ఎంపిడివో రేవూరు గోవిందరావు ఆదేశించారు. మండలంలోని కోవూరుపల్లి, విశ్వనాథరావుపేట బిట్ 2 గ్రామ సచివాలయాల్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్పందన కార్యక్రమంలో అన్ని శాఖల కార్యదర్శులు హాజరై ప్రజల సమస్యలపై వినతులు స్వీకరించి యాప్‌లో నమోదు చేయాలన్నారు. సచివాలయ కార్యదర్శులు బయటకు వెళ్లినప్పుడు ఖచ్చితంగా మువ్‌మెంట్ రిజిష్టర్‌లో నమోదు చేయాలని లేనిపక్షంలో ఉన్నతాధికారుల తనిఖీలలో చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఆయా సచివాలయాలలో వివిధ పథకాల అమలు తీరు గురించి కోవూరుపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రసన్న, విశ్వనాథరావుపేట బిట్ 2 పంచాయతీ కార్యదర్శి ఆర్.చైతన్యను అడిగి తెలుసుకున్నారు.

## కామాక్షితాయి అన్నదానానికి 10,116లు



**బుచ్చి అక్టోబర్ 7 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవార్ల సత్రంలోని అన్నదానానికి 10,116 రూపాయాలు గుంటూరుకి చెందిన కె సాంబశివరావు అందజేసినట్లు ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా దాతకు శేషవస్త్రములు, ప్రసాదాలు అందజేశారు.

## రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



**బిట్రగుంట, అక్టోబరు 7 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని కొడవలూరు-పడుగుపాడు రైల్వే స్టేషన్ల మధ్య 178/25-27 కి.మీ.ఎగువ లైన్‌లో శుక్రవారం గుర్తు తెలియని యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు జిఆర్‌పి ఎస్ఐ అరుణకుమారి తెలిపారు. మృతుడు వయసు 23 నుంచి 25 సంవత్సరాలు వుంటుందని నల్లని నిండు చేతుల చొక్కా, బ్లూకలర్ జీన్స్ ప్యాంట్ ధరించి వున్నాడని తెలిపారు. రైల్వే ట్రాక్‌పై బ్రౌణ్ బ్లూకలర్ చెప్పులు వున్నాయని మృతుడు 5.7 ఎత్తు, ఎడమ చేతి మీద స్వీటి అని చాతి భాగంపై మారి అని పచ్చబొట్టు వున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## బదిలీ అయిన సిఐని సత్కరించిన గౌడ సంఘం నేతలు



**కావలి రూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త** కావలి ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా విశేష సేవలందించి ప్రకాశం జిల్లా పామూరుకు బదిలీపై వెళ్తున్న కె.శ్రీనివాసరావు గౌడ్‌ను శుక్రవారం కావలి గౌడ సంఘం నేతలు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు సురగాని శ్రీనివాసులు గౌడ్, ఉపాధ్యక్షులు తుళ్లూరు శ్రీనివాస్ గౌడ్, డివిజన్ కార్యదర్శి ఉప్పాల శ్రీను గౌడ్, డివిజన్ ప్రచార కార్యదర్శి సందు భరత్‌కుమార్ గౌడ్, నెల్లూరు జిల్లా గౌడ సంఘం జిల్లా కమిటీ సభ్యులు యంయస్ గౌడ్, కావలి రూరల్ మండల గౌడ సంఘం అధ్యక్షులు తుళ్ళూరు వెంకట రమణయ్య గౌడ్, సంఘం నేతలు పాల్గొన్నారు.

## నేడు కావలిలో విద్యుత్‌కు అంతరాయం

**కావలి రూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని పుల్లారెడ్డినగర్ సబ్‌స్టేషన్, రాజీవ్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలలో శనివారం ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని కావలి ఎలక్ట్రికల్ ఎడిఇ భానునాయక్ తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ల పరిధిలో చెట్ల కొమ్మలు కొట్టివేస్తుండటంతో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. పుల్లారెడ్డి నగర్, బృందావనం కాలనీ, కచ్చేరిమిట్ట, ఆర్డీవో ఆఫీసు ప్రాంతం, రామమూర్తిపేట, దంతం వారి వీధి, రాజీవ్‌నగర్, వెంగళరావునగర్, ఏరియా వైద్యశాల ప్రాంతం, ట్రంకురోడ్డులోని కొన్ని ప్రాంతాలలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## రైలు ఢీ .. యువకుడు మృతి



**కోవూరు, అక్టోబం7 ప్రభాతవార్త :** కోవూరులోని పడుగుపాడు రైల్వే స్టేషన్ వద్ద సోమవారం ఎగువ లైన్‌లో 25 సంవత్సరాల గుర్తు తెలియని యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు నల్లని నిండు చేతుల చొక్కా, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతుని ఎత్తు 5.7 అడుగులు, మృతుని ఎడమ చేతి మీద స్వీటి అని, మృతుని ఛాతీభాగంపైన మేరీ అని ట్యాటూలు వేసి ఉన్నట్లు కావలి జీఆర్‌పీ ఎస్సై ఈ సందర్భంగా తెలిపారు. కొడవలూరు -పడుగుపాడు రైల్వే స్టేషన్ల మధ్య 170/25-27 పోస్టుల మధ్య ఈ ప్రమాదం జరిగిందని ఆయన తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు కావలి రైల్వే ఎస్సై(9440627648) అనే నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

## కావలి పట్టణ సిఐ శ్రీనివాసరావు గౌడ్ పామూరుకు బదిలీ



**కావలి, అక్టోబరు 7 ప్రభాతవార్త** కావలి ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు గౌడ్‌ని ప్రకాశం జిల్లా పామూరుకు బదిలీ చేస్తూ గుంటూరు రేంజ్ డిఐజి ఉత్తర్వులు పంపారు. కావలి పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టి ఆయన రెండు సంవత్సరాల నాలుగు నెలలైంది. గుట్కా, సింగిల్ నెంబర్ నిర్వాహకులపై దాడులు చేసి జిల్లాలోనే ఆయన పోలీస్ శాఖలో ప్రత్యేకతను చాటిచెప్పారు. వివాదరహితుడుగా పేరుతెచ్చుకున్నారు. మిస్టరీ కేసుల్ని ఛేదించి అందరి ప్రశంసలు అందుకున్నారు. పట్టణంలోని అన్ని వర్గాల వారితో మంచి సత్సంబంధాలు కొనసాగించారు. పామూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కొండవీటి శ్రీనివాసరావును కావలి పట్టణ సిఐగా బదిలీ చేశారు.

## నిరుపేదలకు భోజన ప్యాకెట్లు పంపిణీ

**కావలి, అక్టోబరు 7 ప్రభాతవార్త** కావలి బుడమగుంట గిరిజన ప్రాంతంలో 80 మంది నిరుపేదలకు భోజన ప్యాకెట్లు శుక్రవారం అందజేశారు. కావలి సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణానికి చెందిన వెంకటేశ్వర్లు, మాలకొండయ్య, శ్రీహరి, రాజశేఖర్‌లు వారి తండ్రి వీరరాఘవులు జ్ఞాపకార్థంగా నిరుపేదలకు భోజన ప్యాకెట్లు అందజేశారు.

## సిసి కెమెరాలపై అవగాహన కల్పించిన టు టౌన్ సిఐ



**కావలి, అక్టోబరు 7 ప్రభాతవార్త** సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దీని వల్ల ఎన్నో ప్రయోజనాలు వున్నాయని కావలి టు టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సుధాకర్ తెలిపారు. టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాపూజీనగర్‌లో సిసి కెమెరాలపై అవగాహన కల్పించారు. బాపూజీనగర్ నివాసితులతో ఆయన చర్చించారు. వారం రోజుల్లో ఏర్పాటు చేసుకుంటామని సిఐకి హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు కావలి టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, షాపింగ్ కాంప్లెక్స్, అపార్ట్‌మెంట్స్, బ్యాంకులు, రద్దీ ప్రదేశాలు, దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఎస్ఐ మాల్యాద్రి, కానిస్టేబుల్ ఎస్.కె.రియాజ్‌లు పాల్గొన్నారు.

## నేడు 5 గంటలపాటు విద్యుత్‌కోత



**కోవూరు, అక్టోబం7 ప్రభాతవార్త :** కోవూరు ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని 3 సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివే యనున్నట్లు ట్రాన్స్‌కో డీఈ సతీష్‌బాబు తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ మూడు సబ్‌స్టేసన్ల పరిధిలోని వినియోగదారులు ఈ విషయాన్ని తెలుసుకుని విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు.

## నాగవరపమ్మకు అసర వాహనం అందజేత



**కోవూరు, అక్టోబం7 ప్రభాతవార్త :** కోవూరులోని గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానానికి కోవూరులోని కాపు వీధికి చెందిన మాజీ నీటిసంఘం అధ్యక్షులు పల్లంరెడ్డి సురేష్‌కుమార్‌రెడ్డి మూడు లక్షల వ్యయంతో తయారు చేసిన అసర వాహనాన్ని శుక్రవారం దేవస్థానానికి అందజేశారు. ఈ సందర్భంగా సురే ష్‌రెడ్డి మాట్లాడుతూ తమ కుమారుడు ప్రత్యేకంగా చొరవ తీ సుకుని ఈ వాహనాన్ని తయారు చేసేలా నిధులు కూడా అందజేశారన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య సురేష్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులను ప్రత్యే కంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన నిర్వాహణ కమిటీ అత్తిపల్లి శివారెడ్డి, బి. మల్లికార్జున్‌రెడ్డి, న్యాయవాది ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ప్రతి మహిళ పొదుపు గ్రూపులో సభ్యులు కావాలి



**కోవూరు, అక్టోబం7 ప్రభాతవార్త :** గ్రామంలోని ప్రతి మహిళ పొదుపు గ్రూపులో సభ్యులు కావాలని ఆ దిశగా వీవోఏలు, గ్రూపు అధ్యక్షులు ప్రత్యేక దృష్టి సారించాలని ఐకేపీ ఏపీఎం వెంకటస్వామి తెలిపారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో శుక్రవారం పక్షోత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆగిపోయి ఉన్న గ్రూపులను గుర్తించి వాటిని తిరిగి పునరుద్ధరించేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా సీఐఎఫ్, స్త్రీనిధి, ఉన్నతి పథకాలకు సంబంధించి తీసుకున్న రుణాలను నూరుశాతం జమ అయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు మంజూరైన పొదుపు గ్రూపు సభ్యులందరికీ రుణాలు అందించేలా చూడాలన్నారు. అందుకుముందు కార్యాలయ ప్రాంగణంలో ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, కార్యదర్శి ధనమ్మ, సీసీలు రాజశేఖర్, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## స్థానిక సమస్యలపై యువత ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, అక్టోబం7 ప్రభాతవార్త :** గ్రామాల్లోని స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంపై యువత దృష్టి పెట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంవీ రమణ అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పాదయాత్రలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం ఆ ఊసే లేదనా న్నరు. నిరుద్యోగుల శాతం తగ్గించాలంటే నూతన పరిశ్ర మలు తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఇప్పటికే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసేలా దృష్టి పెట్టిందనా న్నరు. యువత స్థానిక సమస్యలతో పాటు రాజకీయాలను కూడా ప్రభావితం చేసేలా దృష్టి పెట్టాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ సం ఘం జిల్లా కార్యదర్శి వెంకమరాజు, గండవరపు శేషయ్య, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి సురేంద్ర, మండల అధ్యక్షుడు సురేష్, తదితరులు ప్రసంగించారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కాకి వెంకటరమణ, జక్కాల శ్రీనివాసులును ఏకగ్రీవంగా ఎంపికచేశారు. రాము, రాజశేఖర్, రాజేష్, దినేష్, విజయ్, తదితరులు ఉన్నారు.

## పుల్లారెడ్డినగర్‌లో మహిళ మెడలో 5 సవర్ల దండ చోరీ

**కావలి, అక్టోబరు 7 ప్రభాతవార్త** కావలి పట్టణ పుల్లారెడ్డినగర్‌లో కొండూరు కనకలక్ష్మి మెడలో ఐదు సవర్ల తూకం కల్గిన బంగారు దండను గుర్తు తెలియని అగంతకుడు చోరీ చేశాడు. దాదాపు రెండు లక్షల రూపాయల విలువ కల్గిన బంగారు దండ చోరీ కావడంతో బాధితురాలు లబోదిబోమన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ చోరీ వార్త పుల్లారెడ్డినగర్‌లో తీవ్ర సంచలనం సృష్టించింది.

**షేర్ సర్టిఫికేట్‌లు పోయినవి**

కావలి సర్వబొట్లవారి వీధి, డోర్ నెం. 5-16-8ఎ, ఇంటి నుండి కావలి పిన్నమరాజు వీధి, డోర్ నెం. 6-5-27 ఇంటికి మారుతుండగా ధనూకా అగ్రిటెక్ లిమిటెడ్ కంపెనీలకు సంబంధించిన షేర్ సర్టిఫికేట్స్ నెం: ఫోలియో నెం:215లో 250, 244లో 1000 కు సంబందించిన షేర్ సర్టిఫికేట్స్ పోయినవి. ఎవరికైనా దొరికిన యడల ఈ క్రింది సెల్ నెంబర్లకు తెలియజేయగలరు.

**గోనుగుంట వెంకటేశ్వర్లు**

9985637350, 9701878280

## దంతాల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి




**కోవూరు, అక్టోబం7 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ దంతాల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని దంత వైద్య నిపుణులు సాయి మనోజ్‌కుమార్ పేర్కొన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రథమ బీటెక్ విద్యార్థులకు ఇండక్షన్ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దంతాల ఆరోగ్యం, పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంతాలలో ఏర్పడిన సమస్యలపై సత్వరం చికిత్స చేయించుకోవాలన్నారు. దంతాలు, చిగుళ్ల ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా వ్యక్తిత్వ వికాస నిపుణులు ఎస్‌కే హుమయున్ విద్యార్థులకు శారీరక పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వై. మురళీకృష్ణ, అధ్యాపకులు ఉన్నారు.

## పారిశుధ్య కార్మికులను నిలిపివేయడంపై ఫిర్యాదు



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** కార్పొరేషన్ పరిధిలో గత 12 నెలల నుంచి పని చేస్తున్న పారిశుధ్య కార్మికులను పనుల నుంచి నిలిపివేయడానికి నిరసనగా వారిని వెంటనే పనిలోకి తీసుకోవాలని కోరుతూ వారికి రావాల్సిన బకాయి జీతాలను వెంటనే చెల్లించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ హరితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ నగర, రూరల్ గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, కిన్నెర కుమార్‌లు మాట్లాడుతూ నెల్లూరు నగరపాలక సంస్థల పరిధిలో పారిశుధ్య పనుల నిర్వహణ కోసం గత సంవత్సరం క్రితం కొంతమందిని కొత్తగా పనిలోకి తీసుకున్నారని, వీరి చేత దాదాపు 12 నెలల నుంచి పని చేయించుకుంటూ ఇప్పుడు మేము జీతాలు ఇవ్వలేము కాబట్టి వారిని నిలిపివేస్తున్నట్లు అధికారులు చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ విస్తీర్ణంలో భాగంగా డివిజన్‌లు పెరిగాయని, తగిన సిబ్బంది లేని కారణంగా అక్కడ పని చేస్తున్న కార్మికులపై పని ఒత్తిడి పెరుగుతుందని చెప్పారు. ఎప్పుడైనా జీతాలు ఇస్తారనే ఆశతో పని చేస్తున్న కార్మికులను నిలిపివేయడం అన్యాయమని తెలిపారు. నిలిపివేయబడిన కార్మికులందరూ పేద కుటుంబాలకు చెందిన దళితగిరిజనులని, వారి సమస్యను వెంటనే పరిష్కరించాలనికోరారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు బత్తల కృష్ణయ్య, కొండా ప్రసాద్, రషీద్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నెల్లూరు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సుజాతమ్మ, దేశ మూర్తి, కార్మికులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**వింజమూరు, అక్టోబర్7, ప్రభాతవార్త:** వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వ్యాధులకు దూరంగా ఉండాలని ఆశవాలంటీర్ల యూనియన్ అధ్యక్షురాలు పల్లాపు అరుణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పలు పంచాయతీల్లో డ్రైడే ఫ్రేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు పలు ప్రాంతాల్లో ఆశవాలంటీర్లు పర్యటించి నివాసాల్లో నిల్వ ఉంచిన నీటి తొట్టెలు, డ్రమ్ములను శుభ్రం చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నీటిలో దోమలు వృద్ధి చెంది గుడ్లు పెట్టి దోమలు వ్యాప్తి చెందుతా య న్నారు. మురుగు కాలువల్లో మురుగు లేకుండా ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇటీవల దోమలు విజృంభించ డంతో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ వారి వారి నివాసాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులకు దూరంగా ఉండాలని కోరారు. మురుగు కాలువల్లో ఎబిట్ ద్రావణాన్ని పిచికారీ చేశారు. ఈకార్యక్రమంలో ఆశవర్కర్లు మంజుల, నూర్జహాన్, జయలక్ష్మి, ఆశ, రాధ, పద్మ, బుజ్జమ్మ, రమణమ్మ, లక్ష్మీదేవి, గంగమ్మ, గురవమ్మ , కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులకు అభినందనలు



**వింజమూరు, అక్టోబర్7, ప్రభాతవార్త:** వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలకు చెందిన 9మంది విద్యార్థులు ట్రిబుల్‌ఐటికి ఎంపికయ్యారు. వారిని శుక్రవారం ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య అభినం దించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కనపరచిన విద్యార్థులు ట్రిబుల్ ఐటిలో కూడా చక్కగా రాణించి పాఠశాలకు , విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. పాఠశాలలోని 9మంది విద్యార్థులు ట్రిబుల్ ఐటికి ఎంపిక కావడం ఉపాధ్యాయుల కృషి అన్నారు .చక్కటి విద్యా బోధన, ఆహ్లాదకర వాతావరణం, అధునాతనమైన తరగతి గదుల్లో బోధన జరుగుతుందన్నారు. పాఠశాల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తూ స్టడీ అవర్స్ నిర్వహిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నా రన్నారు.

పాఠశాలలోని సహచర విద్యార్థులు ప్రతిభ కనపరచిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని విద్యాభ్యాసం చేయాలన్నారు. అనంతరం 2021-22 విద్యాసంవతస్సరానికి సంబంధించి 10వ తరగతిలో ఇంగ్లీష్‌లో 90మార్కులకు పైబడి సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి 500రూపాయల వంతున 11,500 రూపాయలను పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు డేగా శ్రీనివాసులు తన సొంతనిధులను అందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉదయగిరి లో ముమ్మరంగా పారిశుద్య పనులు



**ఉదయగిరి అక్టోబర్ 7 ప్రభాతవార్త** మండలకేంద్ర మైన ఉదయగిరి గ్రామ పంచాయితీ నందు దిలార్ బావివీధి,దేవలాలగడ్డ, వీధులలో పారిశుద్య పను లు శుక్రవారం చేయించారు. గురువారం దిలార్‌బా వివీధిలో,దేవలాలగడ్డ వీధులో ఒక బాలికకు డెం గ్యూ జ్వరం నిర్ధారణ అయిన విషయం వార్తపత్రి కలో ప్రచరించడం జరిగింది.ఈ విషయంపై స్పందించిన అధికారులు వెంటనే ఆ రెండు వీధు లలో పారిశుద్యం పనులు చేపట్టారు. పారిశుద్య పనులలో భాగంగా మురికి కాలువలలోని మురికిని తొలగించి సంబంధిత కాలువలకు బ్లీచింగ్ చల్లడం జరిగింది. ఈకార్యక్రమాన్ని పంచాయితీ కార్యదర్శి నరసయ్య,తన పారిశుద్య కార్మికులతో నిర్వహించారు.

## మండ్ల నాగేశ్వరావుకి ఉత్తమ అవార్డు




**ఉదయగిరి అక్టోబర్ 7 ప్రభాతవార్త** ప్రపంచ ఉపా ధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉదయగిరి మం డలంలోని అప్పసముద్రం గ్రామ ఉన్నత పాఠశాల జీవ శాస్త్ర ఉపాధ్యాయులు మండ్ల నాగేశ్వరరావుకు రోటరీ క్లబ్ యజమాని జిల్లా విద్యాశాఖాధికారి పి రమేష్ చేతుల మీదుగా ఆయనకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేశారు. విద్యార్థులకు భవిష్యత్తు భావితరాల వారికి ప్రభుత్వ పాఠశాలలు చక్కటి మార్గం కావాలని తన సొంత నిధులతో లక్షలు వెచ్చించి విద్యార్థులకు బహు మతులు,నగదు ప్రోత్సహకాలు, పేద విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తు స్కూల్‌లో అనేక నిర్మాణ పనులు చేపట్టి విద్యార్ధిని,విద్యార్థులు ప్రశంస లు పొందడంపై ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కిం దని అన్నారు. అనంతరం రోటరీ క్లబ్ విద్యాశాఖ సిబ్బంది ఆయనను పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## కావలి పిజి సెంటర్ ప్రిన్సిపాల్‌గా శ్రీనివాసరావు



**కావలి రూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త** విక్రమ సింహపురి యూని వర్సిటీ కావలి పిజిసెంటర్ ప్రిన్సిపాల్‌గా ఆచార్య సి.హె చ్.శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో ఈ కళా శాలకు స్పెషల్ ఆఫీసర్‌గా కూడా పని చేశా రు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లా డుతూ యూనివర్శిటీ ఉపకులపతి, రిజిస్ట్రా ర్ సహాయ సహకారాలతో కళాశాల అభి వృద్దికి పనిచేస్తానని తెలిపారు. అధ్యాపకు లు, అధ్యాపకేతర సిబ్బం ది పాల్గొన్నారు.

## శ్రీకాంత్ గెలుపు కృషి చేయాలి



**వెంకటాచలం అక్టోబర్ 7 ప్రభాతవార్త** పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి, అభ్యర్ధి కంచర్ల శ్రీకాంత్ గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్ట పని చేయాలని సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సూచించారు.మండల పరిదిలోని కనుపూరు గ్రామంలో టిడిపి,అధ్యక్షులు,ఉపాధ్యాక్షులు,ఇన్‌చార్జీ నాయకులతో ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రత్యేక సమావేశము నిర్వహించారు.అనంతరం అయన మాట్లడుతూ యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు చూపడంలో వైసీపి ప్రభుత్వ విఫలం అయిందన్నారు.మూడు ఏళ్లలో వైసిపి ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని పట్టభద్రులు గుర్తించారన్నారు.అందుకే పట్టభద్రులు టిడిపి వైపు చూస్తూరన్నారు.ప్రతి గ్రామంలో 2019 నవంబర్ 1 నాటికి డీగ్రీ పూర్తియిన పట్టభద్రులందరికి ఓటుకు దరాఖస్తు చేయించాలన్నారు.గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలన్నారు.విద్యావంతుడు కష్టపడి చేసిచేసే తత్వం కలిగిన కంచర్ల శ్రీకాంత్ గెలిపించడం ద్వారా ఆరాచక వైసీపి ప్రభుత్వానికి గట్టిగా బుద్ది చెప్పడమే ద్యేయంగా అందరు కలిసి కట్టుగా పనిచేయలన్నారు.ఈకార్యక్రముంలో టిడిపి నాయకులుమండల అద్యక్షులు గుమ్మడి రాజా యాదవ్,ఉపాధ్యాక్షులు నాగార్జున్‌రెడ్డి, ప్రదానా కార్యదర్శి వల్లూరు రమేష్,మెదరమిట్ల కోదండనాయడు, ఉప్పలపాటి ధనుంజయ్యానాయడు,పఠాన్ ఖాయ్యుమ్‌ఖాన్,సండి రమనయ్య,తదితరులు పాల్గోన్నారు.

## అనధికార ఫ్యాక్టరీని నిలిపివేయాలి



**సైదాపురం, అక్టోబరు 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాగనరామాపురం గ్రామం లో అనధికారికంగా నిర్వహిస్తున్న ఫ్యాక్టరీని వెంటనే నిలిపివేయాలని ఆ గ్రామ ప్రజలు తహసీల్దారు పి.కృష్ణకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. దీంతోతహసీల్దారు పి.కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో నిర్వహిస్తున్న ఆ ఫ్యాక్టరీపై నోటీసు-7 ఇవ్వడం జరిగిం దని, క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఫ్యాక్టరీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# చెత్త సంపద తయారీ కేంద్రం తనిఖీ



**మనుబోలు, అక్టోబరు 7 ప్రభాతవార్త** వీరంపల్లి రోడ్డులో హైవే పక్కన వున్న చెత్త సంపద తయారీ కేంద్రాన్ని శుక్రవారం మధ్యాహ్నం మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు పిడి శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఇక్కడ చెత్త సంపద తయారీ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తుంది తెలిసిందే. మే 17వ తేది జిల్లా కలెక్టర్ ఈ సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసి మహిళలతో ముఖాముఖి మాట్లాడి నర్సరీ మంజూరుకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యుపిసి షెడ్‌ను బాగా అభివృద్ది చేసి నర్సరీ ద్వారా అలంకార మొక్కలు అమ్ముటకు ప్రతిపాదనలు డిపివో పెట్టారు. ఈ నేపధ్యంలో ఇరిగేషన్ ప్రాజెక్టు పిడి తనిఖీ చేయడం విశేషం. ఆయన వెంట హార్టికల్చర్ ఆఫీసర్ సుబ్బారెడ్డి, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ఇవోపిఆర్‌డి పుట్టా రమణయ్య, పంచాయతీ కార్యదర్శి ఆత్మకూరు వెంకట రమణయ్య, ఎపివో రాజమ్మ, విఆర్వో నాగార్జునరెడ్డిలు పాల్గొన్నారు.

# రూ.15కోట్లతో సౌత్‌మోపూరు అభివృద్ధి



**నెల్లూరురూరల్, అక్టోబరు7 ప్రభాతవార్త** రూరల్ పరిధిలోని సౌత్‌మోపూరు గ్రామంలో రూ.15కోట్ల మేరకు అభివృద్ధి పనులు పూర్తయ్యాయని వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. స్థానిక శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం సౌత్‌మోపూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రారంభించిన ప్రతి పనినీ పూర్తిచేశే లక్ష్యంతో ఎమ్మెల్యే కోటంరెడ్డి పనిచేస్తున్నారన్నారు. సంక్షేమం అమలులో దేశానికే ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, నిరంతరం ప్రజల్లో ముందుకు సాగుతోన్న ఎమ్మెల్యే కోటంరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధి ప్రసన్న కే సాధ్యం



**కొడవలూరు అక్టోబర్ 7 ప్రభాతవార్త:** కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి నిర్వహిచనున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొడవలూరు మండలంలో అక్టోబరు 12, 13, 16వ తేదీలల్లో నిర్వహించబడును, కోవూరు నియోజకవర్గం అభివృద్ధి ప్రసన్న కే సాధ్యం అని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు తెలియజే శారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్‌కార్యాలయంలో ఎంపిడీవో సుబ్రహ్మణ్యం మండల అధికారులతో సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసిఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు పాల్గోన్నారు. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ క్యాలండర్ చెప్పిన విధంగా ముఖ్యమంత్రి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను కోవూరు నియోజకవర్గం అమలు చేయటంలో కోవూరు నియోజకవర్గం అభివృద్ధి ప్రదాతలు అయిన నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి నుంచి శాసనసభ్యులు ప్రసన్నకుమార్‌రెడ్డి లకే సాధ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దారు రమాదేవి, ఎపిడీవో సుబ్రహ్మణ్యం, ఎస్సై సుబ్బారావు మండల వివిధ శాఖల ఎఇలు తదిదరులు పాల్గోన్నారు.

# దీప జ్యోతుల ప్రసాదం





**విడవలూరు అక్టోబర్ 7 ప్రభాతవార్త** విజయదశమి పురస్క రించుకొని దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శర న్నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలో వెలసియున్న శ్రీరాజరాజేశ్వరీ దేవి వివిధ అవతారాల్లో భక్తులకు దర్శమిచ్చారు. ఆలయ అర్చకులు నాగరాజుశర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయదశమి పర్వదిన మరసటిరోజు ఎన్నో సంవత్సరాల నుండి ఆనవాయితీగా భక్తులు కోరిన కొర్కెలు తీర్చే దీపపు జో్యతులు ప్రసాదం అందజేశారు. వెలుగుతున్న ద్విపపు జ్యోతిని భక్తులు మింగుతారు. నవరాత్రుల ఉత్సవా లలో అమ్మవారి ద్విపపు జ్యోతి ప్రసాదం స్వీకరించిన భక్తులకు కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం సంతానం లేని వారు ఆర్ధిక బాధలతో ఇతర సమస్యలతో బాధపడుతున్నవారు ఈ అమ్మవారి ప్రసాదం స్వీకరించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చి ప్రసాదం స్వీకరిస్తారు.ఈ ఉత్సవాలను దేవస్థాన కమీటి ఆర్‌ఆర్‌యూత్ పర్యవేణలో నిర్వహించారు.

# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి




**దుత్తలూరు, అక్టోబర్7, ప్రభాతవార్త:** అనుమానాస్పదంగా ఓ వ్యక్తి మృతిచెంది చెరువులో శవమై కనిపించిన సంఘటన దుత్తలూరు మండలం భైరవరం పంచాయతీలో జరిగింది. మృతుని కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భైరవరం పంచాయతీ పరిధిలోని తుర కపల్లి ఎస్సీ కాలనీకి చెందిన నేలటూరి నర్శింహులు(23) కు అదే కాలనీకి చెందిన సుశీలతో గతరెండేళ్ళక్రితం వివాహమైంది. అయితేకు టుంబ సభ్యుల కలహాల మేరకు కొన్ని రోజుల క్రితం నర్శింహులు తన భార్యతో కలసి అత్తవారింటికి వెళ్ళి అక్కడే నివాసముంటున్నాడు .దీంతో నర్శింహులు తల్లిదండ్రులు జీవనోపాది కోసం బెంగుళూరుకు వెళ్ళా రు. దసరా రోజున నర్శింహులు అతని భార్య అన్న వెంకటేష్‌తో కలిసి భైరవరంవెళ్ళి మద్యం సేవించి రాత్రి అంతా అక్కడే ఉన్నాడు. తెల్లవారుజామున వెంకటేష్ ఒక్కడే ఇంటికి వచ్చాడని , నర్శింహులు ఎందుకు రాలేదని కుటుంబ సభ్యులు నిలదీశారు. శుక్రవారం ఉదయం భైరవరం-తురకపల్లి వాగులో నర్శింహులు మృతదేహాన్ని గమనించిన స్థానికులు మృతుని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఎస్ఐ బాజిరెడ్డి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని వాగులో నుంచి మృతదేహాన్ని బయటకుతీశారు. తన కుమారుడిని వెంకటేష్ చంపేశాడని పోలీసులకు మృతుని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని శవ పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు సహకరించాలి



**కోవూరు, అక్టోబం7 ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులు మరింత వేగవంతం అయ్యేలా సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారిణి ఎం. ధనలక్ష్మి అన్నారు. కోవూరు మం డలం రామచంద్రాపురం కాలనీలో జరుగుతున్న నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్దిదారులు ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసు కోవాలన్నారు. అదేవిధంగా చేపట్టే నిర్మాణాలు నాణ్యతగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబ డి చేపట్టాలన్నారు. జగనన్న కాలనీలోని లేఅవుట్ అధికారులు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసు కుని నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి, గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, పంచాయతీ కార్యదర్శి కరుణ, తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయునికి అభినందన సభ



సైదాపురం, అక్టోబరు 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని మర్లపూడి హైస్కూల్ నందు గణితశాస్త్ర ఉపాధ్యాయుడైన ఇ.రమేష్‌బాబుకి సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. ఈ నెల 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా నెల్లూరు రోటరీక్లబ్ వారు రమేష్‌బాబును ఉత్తమ ఉపాధ్యాయునిగా సన్మానం చేసిన నేపథ్యంలో తోటి సహచరులు, విద్యార్థులతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చలపతి తెలిపారు.